# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 20-04-2026** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

**1.** **అన్న క్యాంటీన్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని వెల్లడించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**

**2.** **గోదావరి పుష్కరాలకు 94 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టామన్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్.**

**3.** **నాణ్యమైన సేవలతో అబ్కారీ శాఖను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్న ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర .**

**4.** **పోషకాహారం, శిశు సంరక్షణతో బాల్య వికాసాన్ని కేంద్ర ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్న మంత్రి వై.సత్యకుమార్ యాదవ్.**

**5.** **చందనోత్సవం సందర్భంగా శ్రీలక్ష్మీ వరహా స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన హోం మంత్రి వి. అనిత.**

==========================

అన్న క్యాంటీన్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆయన జన్మదినం సందర్భంగా విజయవాడ నగరంలోని పటమట అన్నక్యాంటీన్‌లో ప్రజలకు అల్పాహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజలతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అన్నింటికంటే పవిత్రమైన కార్యక్రమం అన్నదానం అని చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో బాధపడకూడదనే లక్ష్యంతో 5 రూపాయలకే నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి అన్న క్యాంటీన్ ప్రారంభించామని చంద్రబాబు నాయుడు తెలియజేస్తూ...

వాయిస్..30.. సెకన్లు

--------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఈ రోజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని రంగాల్లోనూ ఆంధ్రప్రదేశ్ సరికొత్త శిఖరాలను అధిరోహిస్తోందని పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు

రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ఉపముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ లతో పాటు పలువురు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

--------------------------

గోదావరి పుష్కరాలకు 94 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అఖండ గోదావరి మహా పుష్కరాల అభివృద్ధి పనుల్లో భాగంగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో భూగర్భ విద్యుత్ లైన్ నిర్మాణ పనులు, గోదావరి ఘాట్ రోడ్ అభివృద్ధి పనులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి ఈరోజు ప్రారంభించారు. అలాగే గౌతమి ఘాట్ వద్ద విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో కందుల దుర్గేష్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు 94 కోట్ల రూపాయలతో 56 పనులను చేపట్టామని తెలిపారు. పుష్కరాలనాటికీ అఖండ గోదావరి ప్రాజెక్ట్ ను అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి వెల్లడిస్తూ..

వాయిస్..30.. సెకన్లు

--------------------------

విశాఖపట్నంలోని రామా టాకీస్ సమీపంలో ఉన్న ఆబ్కారీ దుకాణాన్ని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఈరోజు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణంలో సదుపాయాలు, బిల్లింగ్, ఎక్సైజ్ సురక్ష యాప్ వినియోగాన్ని తనిఖీ చేశారు. అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, నాణ్యమైన సేవలతో అబ్కారీ శాఖను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కల్తీ మద్యం నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

--------------------------

తమిళనాడు రాష్ట్రంలో రెండు రోజులపాటు జరిగే ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమిళనాడులోని వివిధ ప్రాంతాల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ మధ్యాహ్నం కోయింబత్తూరులో ఎన్డీయే పార్టీలు నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబునాయుడు పాల్గొని ప్రసంగించారు.

--------------------------

ఆరోగ్యవంతమైన బలమైన భవిష్యత్తు తరం స్వావలంబన కలిగిన వికసిత్ భారత్ కు మూలస్తంభంగా నిలుస్తారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. 'మిషన్ సక్షమ్ అంగన్‌వాడీ, పోషణ 2.0' క్షేత్రస్థాయిలో పోషణ నుండి దేశ నిర్మాణం వరకు అనే అంశంతో దేశవ్యాప్తంగా అమలువుతోందని చెప్పారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఈ రోజు స్పందించారు. 14 లక్షలకు పైగా అంగన్వాడీ కేంద్రాలు, 13 లక్షలకు పైగా కార్యకర్తలు, 9 కోట్లకు పైగా లబ్ధిదారులకు విస్తరించిన సేవలతో, కేంద్ర ప్రభుత్వం పోషణ, శిశు సంరక్షణ, బాల్య వికాసాన్ని గొప్ప స్థాయిలో బలోపేతం చేస్తోందని తెలిపారు.

--------------------------

ఉత్సవాలు, జాతరలు దేశ సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం, పసివేదల గ్రామంలో నిర్వహిస్తున్న గోగులమ్మ తల్లి జాతర ఉత్సవాలలో ఆమె ఈ రోజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పురందరేశ్వరి

మాట్లాడుతూ, గ్రామ ప్రజలతో కలిసి జాతరలో అమ్మవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని తెలిపారు. జాతరలలో ప్రదర్శించే స్థానిక హస్తకళలు, ఉత్పత్తులు స్థానిక ఆర్థిక వ్యవస్థకు దోహదపడతాయని తెలిపారు.

----------------------------

విశాఖపట్నం జిల్లా సింహాచలంలో కొలువుదీరిన శ్రీలక్ష్మీ వరహా స్వామివారి చందనోత్సవం ఘనంగా జరుగుతోంది. ఈ తెల్లవారుజామున స్వామి వారిని ఆలయ అనువంశిక ధర్మకర్తలు పి. అశోక్ గజపతిరాజుతోపాటు ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రజలు పెద్దఎత్తున సింహాచలానికి తరలిరావడంతో క్యూ లైన్లు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అక్షయ తృతీయ సందర్భంగా ఈ ఒక్క రోజే మాత్రమే సింహాచలంలోని శ్రీ వరాహా లక్ష్మీ నరసింహ స్వామి వారు నిజరూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి హోం మంత్రి వంగలపూడి అనిత పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి అనిత మాట్లాడుతూ,

వాయిస్..30. సెకన్లు

----------------------------

సామాజిక సమానత్వానికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరులు అని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. బసవేశ్వరుని జయంతి సందర్భంగా నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ ఈరోజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తన బోధనలు, రచనలతో సామాజిక మార్పు కోసం బసవేశ్వరుడు ప్రయత్నించారని అన్నారు. సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి బసవేశ్వరుల ఆలోచనలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

----------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 133 వ సంచిక ఈనెల 26వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. “మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని, మై జి.ఓ.వి డాట్ ఇన్ వెబ్‌సైట్‌కు లేదా నరేంద్రమోదీ యాప్‌కు గాని ఈ నెల 24వ తేదీ వరకు పంపవచ్చు.

----------------------------

వ్యర్థాల రహిత రాష్ట్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా రాజాంలో ఆయన నిన్న విలేకరులతో మాట్లాడారు. 530 కోట్ల రూపాయలతో 107 వ్యర్థాల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే అవసరమైన స్థలాలను గుర్తించామని, రెండు మూడు నెలల్లో ఈ కేంద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో డంపింగ్ యార్డులు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్దిదిద్దుతామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులు గతేడాది కంటే మెరుగుపడేలా పురపాలక సంస్థలను సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల కేంద్రాలను రాష్ట్ర వ్యాప్తంగా 210 ఏర్పాటు చేస్తామని తెలిపారు.

====================